ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com Journalism first



# మెట్రో రైల్ భవన్‌లో
# మువ్వన్నెల పతాకం రెపరెపలు

- నగరాభివృద్ధిలో మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టు కీలకం
- మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



హైదరాబాద్, (ఆంధ్రప్రభ): హైదరాబాద్ మెట్రో రైల్ భవన్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి, సిబ్బంది, వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుండి నడిపించిన మహానాయకుల త్యాగాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆ స్ఫూర్తితోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా అందరూ కృషి చేయాలని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యొక్క దృష్టిలో మెట్రో ఫేజ్-2 ప్రాజెక్ట్ కీలక భాగమని ఎండీ పేర్కొన్నారు. ఫేజ్-2కు అవసరమైన అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేందుకు, అన్ని ప్రాథమిక పనులను వేగంగా పూర్తి చేయాలని మెట్రో అధికారులను ఆయన కోరారు. పాతబస్తీలో మెట్రో కారిడార్ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరలో టెండర్లు ఆహ్వానించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు.జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో హెచ్ఎంఆర్ఎల్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.